# 25

# తుఫాను నడుమ నిశ్చలత

## (7:1-8)

తుఫాను కొట్టుతున్నప్పుడు నేను నా భార్య ఓక్లహోమా పట్టణానికి వెళ్లుతున్నాం. ఒక నిమిషం పాటు రోడ్డు పొడిగా ఉంది; ఆ తరువాత, వర్షంచే కొట్టబడ్డాం. మెరుపులు మేఘాలను వెలిగిస్తున్నాయి; ఉరుములు కారును బ్రద్ధలుకొట్టేలాంటివిగా చేస్తున్నాయి. నేను ముందుకు ఒరిగి రోడ్డును చూడడానికి విండ్‌షీల్డ్ గుండా తొంగి చూచాను. తుఫాను ఉద్రిక్తమయ్యి కారును దెబ్బతీసేలా ఉంది. రహదారికి ప్రక్కనే నిలపాలని దాదాపుగా నిర్ణయించుకొన్నాను. అంతలోనే నీలి ఆకాశం కన్పించింది, సూర్య కిరణాలు కిటికీలలో గుండా ప్రవేశించాయి. ఎదురుగా మాత్రం కదులుతున్న మేఘాలు తళతళలాడుతున్న మెరుపులు ఆకాశంలో విహరిస్తున్నాయి – మా ప్రయాణంలో యింకా ఎక్కువైన తుఫాను వేచియుంది – అయితే ప్రస్తుతానికి, అంతా ప్రశాంతంగా ఉంది. కనీసం కొంతసేపు మేము క్షేమంగా ఉన్నాం.

ప్రకటన గ్రంథంలో గుండా మన ప్రయాణం ఆ అనుభవాన్ని పోలియుంది. ఆరవ అధ్యాయంలో చెలరేగిన తుఫానులోనుండి 7వ అధ్యాయం యొక్క సూర్య కాంతి ప్రకాశం లోనికి వచ్చాం. ఎక్కువైన తుఫాను వేచియుంది; కాని ప్రస్తుతానికి, ప్రకృతి దృశ్యం నిర్మలంగా ఉంది.

ప్రకటన చదవబడుతున్నప్పుడు 7వ అధ్యాయపు దృశ్యాలను తొలిగా వింటున్నవారికి ఆశ్చర్యం కలిగించి యుండవచ్చు. మొదటి ఆరు ముద్రలు ఒకదానివెంట ఒకటి విప్పబడ్డాయి. తరువాత ఏడవ ముద్ర విప్పబడుతుందని శ్రోతలు ఎదురు చూచి ఉండవచ్చు; కాని దానికి మనం వెళ్లక ముందు (8:1లో), రెండు రంగాలకు మధ్య విరామ కాలమని వ్యాఖ్యానకర్తలు పిలిచేది ఉంది. "ఇంటర్‌ల్యూడ్" లేక "పెరంతసిస్" ఇందులో: 144,000 మందికి వేసే సింబాలిక్ ముద్ర; సింహాసనం చుట్టు లెక్కింప శక్యము కాని సమూహం.[1]

యోహాను ఉద్దేశం సంఘటనల క్యాలండర్ తయారు చేయడం కాదని, 6వ అధ్యాయం వెంట 7వ అధ్యాయం కాలక్రమాన్ని అనుసరించలేదని ఎక్కువమంది వ్యాఖ్యానకర్తలు అంగీకరిస్తారు. ఏడవ అధ్యాయంలోని సంఘటనలు ఆరవ ముద్రకు ముందుగానే సంభవించినట్టు పలు సూచనలు మనకు కన్పిస్తాయి; మొదటి ముద్రకు ముందుగానే కూడ అవి జరిగియుండవచ్చు:

అయిదవ ముద్ర క్రింద, ప్రత్యుపకారం కొరకు హతసాక్షులు కేకలువేశారు. న్యాయ నిరూపణ జరుగక ముందు "కొంచెము కాలము" వేచియుండమని వారు సూచింపబడ్డారు (6:11). న్యాయ నిరూపణ తరువాత జరుగుతుందనే వాస్తవం, ("కొంచెము కాలము") అనే

సమయం అయిదు, ఆరు ముద్రల మధ్య గడిచిపోయినట్టు, ఆరవ ముద్రను విప్పినప్పుడు సూచిస్తుంది. 7వ అధ్యాయంలోని సంభవాలు ఆ కాలంలోనికి సరిపోగలవు.

7వ అధ్యాయం మొదట్లో, దేవుని దాసులు ముద్రింపబడక ముందు "భూమికి ఏ హానియు చేయవద్దని" నలుగురు దూతలకు చెప్పబడింది (7:3). ఏదియెలాగున్నా, 6వ అధ్యాయంలో ఎర్రని గుఱ్ఱము మీద కూర్చున్నవానికి "భూలోకములో సమాధానము లేకుండ చేయుటకును" (6:4), పాండుర వర్ణము ("pale"; KJV) గుఱ్ఱం మీద కూర్చున్నవానికి, "ఖడ్గమువలనను కరవువలనను మరణమువలనను భూమిలోనుండు క్రూర మృగములవలనను భూనివాసులను చంపుటకు భూమియొక్క నాలుగవ భాగముపైన అధికారము" యియ్యబడింది (6:8బి). నాల్గవ రౌతుతో "భూమికి" "హాని" జరిగేదాన్ని బట్టి చూస్తే, గుఱ్ఱపు రౌతులు సవారి ఆరంభానికి ముందుగానే 7వ అధ్యాయంలోని ముద్ర వేయడం జరిగినట్టు సూచింపబడుతుంది.

7వ అధ్యాయంలోని నాలుగు వాయువులు, 6వ అధ్యాయంలోని నలుగురు రౌతుల సంకటములకు ప్రాతినిధ్యంగా ఉండొచ్చు. ఇది వాస్తవమని J. W. Roberts ఒప్పింప బడ్డాడు:

> ఈ (నాలుగు) వాయువులు అపొకలిప్స్ యొక్క నిశ్చయమైన గుర్తింపును బట్టి నలుగురు రౌతులకు కేవలం మరొక సింబలైయుంది. జెకర్యా దర్శనంలో, నలుగురు రౌతులు బహిర్గతంగా ఆకాశము యొక్క నాలుగు వాయువులుగా అపొకలిప్స్ కొనసాగించుతూ ఆకర్షిస్తుంది (జెకర్యా 6:5).[2]

రాబర్ట్ రైటైయుంటే, ప్రకటన 7వ అధ్యాయంలో వర్ణించబడిన క్రైస్తవులు ముద్రించ బడడమనేది మొదటి ముద్రకు ముందుగానే జరిగియుండాలి.

పై సమాచారాన్ని లెక్కలోనికి తీసికొని, 7వ అధ్యాయంలోని సంభవాలు సింహావలోకనముగా మనం తలంచుదాం – 6వ అధ్యాయంలో చిత్రింపబడిన భయంకరమైన సంభవాలకు ముందే సంభవించినవిగా తలంచుదాం.[3]

"అది నిజమైతే, 7వ అధ్యాయంలోని వర్ణన ముందుగానే ఎందుకు పెట్టలేదు?" అనే ప్రశ్నను లేవనెత్తుతుంది. పలు కారణాలను సూచించవచ్చు: డ్రమాటిక్ ఇఫెక్ట్ (ఉద్రేకం కలిగించే ఫలితాన్ని) సాధించడానికి విషయాన్ని యిలా అమర్చియుండవచ్చు. ఉండేకొద్దీ ఎక్కువ పెద్దగా వినిపించే ప్రామాణికమైన సంగీతంతో 6వ అధ్యాయాన్ని పోల్చవచ్చు. అప్పుడు, మన జ్ఞానేంద్రియాలు తట్టుకోలేకపోయినప్పుడు, నెమ్మదికరమైన లేఖన భాగం మన చెవులకు శుభాకాంక్షలను వినిపిస్తుంది – తిరిగి టెన్షన్ అధికం కాకముందు – ఒకవైపుకు మొగ్గే మధుర స్వరం మన ఆత్మలను నెమ్మదిపరుస్తుంది. 7వ అధ్యాయం నెమ్మదిపరచే ఇంటర్లూడైయుంది.

ఎక్కువగా తగిన వివరణ ఏమంటే, 6వ అధ్యాయానికి ప్రతిఫలంగా వచ్చేదానికి 7వ అధ్యాయం జవాబిస్తుంది. 6వ అధ్యాయంలో చిత్రింపబడిన విపత్తు అనంతరం – ప్రత్యేకించి విశ్వం యొక్క సింబాలిక్ నాశనం తరువాత, – యోహాను పాఠకుల సహజమైన ప్రశ్న "అయితే క్రైస్తవుల సంగతి ఏమిటి? ఈ సంగతులు జరిగినప్పుడు మాకేమి

సంభవిస్తుంది?" 7వ అధ్యాయం జవాబిస్తుంది.

7వ అధ్యాయంలో రెండు దృశ్యాలు చిత్రింపబడ్డాయి: 144,000 మందిని ముద్రించడం (1-8 వచనాలు), సింహాసనం చుట్టు లెక్కింప శక్యం కాని సమూహం (9-17 వచనాలు). ఈ పాఠంలో 144,000ని చర్చిస్తాం, తరువాత దానిలో మహా గొప్ప సమూహాన్ని చూస్తాం.

## దేవుని యొద్ద మాట యొక్క ఏర్పాటుంది: ఆయన తన సొంతవారిని కరుణిస్తాడు (7:1-3)

"అటుతరువాత" అంటూ 7వ అధ్యాయం ఆరంభమౌతుంది (1ఎ వ.). ప్రకటన గ్రంథంలో "అటుతరువాత" అనేవి "గ్రీకులో క్రొత్త అంశాన్ని లేక నూతన ఆలోచనా విధానాన్ని పరిచయం చేయడానికి ఉపయోగించబడింది."[4] "అటుతరువాత" అని అపొస్తలుడు ఏమి చెప్పాడంటే, "భూమియొక్క నాలుగు దిక్కులలో నలుగురు దేవదూతలు నిలిచియుండి, భూమిమీదనైనను సముద్రముమీదనైనను ఏ చెట్టుమీదనైనను గాలి వీచకుండునట్లు భూమియొక్క నాలుగు దిక్కుల వాయువులను పట్టుకొనియుండగా చూచితిని" (1 వ.). (పేజీ 169 చూడు.)

ఈ గ్రంథమంతటిలో దేవదూతలు దేవుని ఏర్పాట్లను చేస్తున్నట్టు మనం చూస్తాం. కొందరికి ప్రత్యేకమైన పనులు యివ్వబడ్డాయి: ఒకనికి "అగ్నిమీద అధికారము" యివ్వబడింది (14:18), మరియొకనికి "జలముల మీద అధికారం" (16:5). 7వ అధ్యాయంలో "భూమిలోనుండు వాయువులను" లోబరచుకొను అధికారం.[5] నాలుగు "కాస్మిక్ నంబర్" (సృష్టి అంకె), ప్రకటనలో, తరచుగా మానవాళిని సూచిస్తుంది.[6]

"భూమియొక్క నాలుగు దిక్కులలో నిలిచిన" నలుగురు దేవదూతలు (1బి వ.): ఒకటి తూర్పు; మరొకటి పడమర, ఉత్తరం, దక్షిణం. "భూమియొక్క నాలుగు దిక్కులు అనేది యిక్కడే కాని, యెషయా 11:12లోనే గాని,[7] లేక దిన వార పత్రికల్లోనే గాని[8] ఏ మాత్రం 'అశాస్త్రీయం' కాదు." "అబ్రహాముకు ఎంతో ముందుగా సార్వత్రికతను గుప్తం చేసి భూమి యొక్క నాలుగు దిక్కులు అనే పదం గుప్తం చేయబడింది."[9]

"భూమియొక్క నాలుగు దిక్కులలో నలుగురు దూతలు నిలిచియుండి భూమి మీదనైనను సముద్రముమీదనైనను ఏ చెట్టుమీదనైనను[10] గాలి వీచకుండునట్లు భూమి యొక్క నాలుగు దిక్కుల వాయువులను పట్టుకొనియుండగా చూచితిని" (1సి వ.) వాయువులు నాశనపు ఏజెంట్లు - "చెట్లకైనను" (3బి వ.), "భూమికిని సముద్రమునకును హాని కలుగజేయునవి" (2బి వ.). దేవుని ఉగ్రతకు సింబల్స్‌గా వేగముగా వీచు గాలులు తరచుగా ఉపయోగించబడినవి.[11] ఇక్కడ భూమిమీదికి విడిచిపెట్టబడబోవు భీతులకు గురుతుగా అవి ఉన్నాయి. నలు దిశలనుండి వచ్చు నాలుగు వాయువులు, "సంకటం ప్రతి దిశనుండి" వస్తుందనే వాస్తవం గమనార్హం. ఈ దృశ్యాన్ని నీ మనస్సులో నీవు వీక్షించుచుండగా, అడవి మృగాలు కొరడాల క్రింద నిలుపబడినట్టు ఆ సుడి గాలులు విడిపింపబడడానికి సతమతమౌతున్నాయి!

"వేరొక దూత సూర్యోదయ దిశనుండి పైకి వచ్చుట చూచితిని" అని యోహాను అన్నాడు (2ఎ వ.), అంటే, "తూర్పు దిశనుండి" అని అర్థం (NIV). తూర్పు దిశతో దేవుని కృపా ప్రత్యక్షతలకు సంబంధం ఉన్నట్టు యూదులు ఆలోచించేవారు (ఆదికాండము 2:8), పరదైసు తూర్పు వైపున పెట్టబడింది, దేవుని మహిమ తూర్పు దిశనుండి దేవాలయంలోనికి వచ్చింది (యెహెజ్కేలు 43:2), మరియు మెస్సీయ తూర్పునుండి వస్తాడని ఎదురు చూచారు.[12] సూర్యోదయ దిశనుండి దూత రావడం, ప్రభువు వద్దనుండి నిరీక్షణా సందేశం వస్తున్నట్టు సూచిస్తుంది.

ఈ దూత యొద్ద "సజీవుడగు దేవుని ముద్ర"[13] ఉంది (2బి వ.). "తూర్పు దేశపు రాజులకు వారి ప్రత్యేకమైన ముద్రలుండేయి. తమ సొత్తులను భద్రంగాను, చట్టపరమైన డాక్యూమెంటుల చెల్లదగినవిగా చేసికొనడానికి ఆ ముద్రతో ముద్రించుకునేవారు."[14] సాధారణంగా, ఈ ముద్రలు శిఖా ఉంగరాల మీద ఉండేయి (ఆదికాండము 41:42; ఎస్తేరు 3:10; 8:2లను చూడు), అవి పిడితో కూడిన లోహపు ముద్రలై యుండవచ్చు.

"భూమికిని సముద్రమునకును హాని కలుగజేయుటకై అధికారముపొందిన ఆ నలుగురు దూతలతో ఈ దూత–మేము మా దేవుని దాసులను వారి నొసళ్లయందు ముద్రించువరకు భూమికైనను సముద్రమునకైనను చెట్లకైనను హాని చేయవద్దని" (2డి వ., 3ఎ వ.) బిగ్గరగా చెప్పెను. "తన దాసులకు" ఈ మాట ప్రకటన 1:1లో కన్పించే ఆరంభ పదాలే (1:1).[15] దేవునికి చెందినవారినందరిని అది సూచించుచుండగా, అది ప్రత్యేకించి ఆ సమయంలో హింసింపబడుతున్న క్రైస్తవులకు ఉద్దేశించబడింది.

దేవుడు తన ప్రజల విషయంలో అక్కర కలిగియున్నాడు. "నా పిల్లలు సిద్ధమయ్యేవరకు భయము కలిగించేవాటిని నిలుపు చేయండి" అన్నట్టు ఆయన అన్నాడు.[16] బైబిల్లోని ఒక గొప్ప సత్యమేమంటే దేవుడు తన పిల్లల పక్షంగా ఉంటాడు! నన్ను అపార్థం చేసికోవద్దు; రక్షణను ప్రసాదించు విషయంలో "దేవుడు ఏ విధమైన పక్షపాతం చూపించడు" (అపొస్తలుల కార్యములు 10:34బి, 35; గలతీయులకు 3:28 కూడ చూడు).[17] ఏదియెలాగున్నా, ప్రభువైన క్రీస్తుకు విశ్వాసము విధేయతతో స్పందించినప్పుడు, అతడు దేవునికి ప్రియమైనవాడైయుంటాడు![18]

ఆదికాండం 6:8లో, "నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను" అని మనం చదువుతాం. అదే విషయం మోషే, సమూయేలు, దావీదు, మరియ, మరియు ప్రభువైన యేసును గూర్చియు చెప్పబడింది (నిర్గమకాండము 33:12; 1 సమూయేలు 2:26; అపొస్తలుల కార్యములు 7:46; లూకా 1:30). జ్ఞాని యిలా అన్నాడు, "సత్పురుషునికి యెహోవా కటాక్షము చూపును" (సామెతలు 12:2ఎ), కీర్తనల కర్త యిలారాసాడు, "తనయందు భయభక్తులు గలవారియందు ... యెహోవా ఆనందించును" (కీర్తనలు147:11ఎ). "అయితే, మేలు చేసి శ్రమ అనుభవించినప్పుడు నీవు ఓర్పుతో సహించిన యెడల, అది దేవునికి ప్రియమైయుంటుంది"![19] (1 పేతురు 2:20బి) అనే వాక్యం సరియైనదిగా ఉంది.

నీవు క్రైస్తవుడవైనప్పుడు, నీవు దేవునికి ప్రత్యేకమైన వ్యక్తియైయుంటావు[20] – సమస్యలు నీ జీవితం మీద దాడి చేసినంత మాత్రాన నీ ప్రత్యేకత తగ్గదు. వాస్తవానికి, ఆ సమస్యలను నీవు విశ్వాసంతో ఎదుర్కొన్నప్పుడు, (అది సాధ్యమైతే) నీవు ప్రభువునకు యింకను

ప్రత్యేకమై ఉంటావు.

## దేవుని యొద్ద కాపుదల ముద్ర ఉంది:
## ఆయన తనవారిని లక్ష్యపెట్టును (7:2-4)

తన ప్రియులైనవారి కొరకు దేవుడు ఏమి చేస్తాడు? ఈ క్రింది జవాబును జాగ్రత్తగా చదువు, యిది మన పాఠం యొక్క ప్రాథమిక వర్తమానం.

లేఖనంలో కీలకమైన పదం "ముద్ర": తూర్పు దిశనుండి వచ్చిన దూతవద్ద "సజీవుడగు దేవుని ముద్ర ఉంది" (2 వ.). మా దేవుని దాసులను "వారి నొసళ్లయందు" ముద్రించువరకు "భూమికిని, సముద్రమునకును, చెట్లకును హాని" చేయవద్దని ఆ నలుగురు దూతలకు అతడు బిగ్గరగా చెప్పాడు (3 వ.). (పేజీ 170 చూడు.) "ఇశ్రాయేలు కుమారుల ప్రతి గోత్రంనుండి" మొత్తం "144,000 మంది" ముద్రింపబడ్డారు (4 వ.). ఇశ్రాయేలు 12 గోత్రాలు ప్రస్తావించబడ్డాయి, మరియు గోత్రానికి "పన్నెండువేల మంది చొప్పున ముద్రింపబడ్డారు" (7:5-8).

5వ అధ్యాయంలో ఏడు ముద్రలు వేయబడిన పుస్తకాన్ని గురించి చదివినప్పుడు ముద్ర యొక్క ప్రాముఖ్యతను మనం గుర్తించాం. ముద్రకు మూడు రకాలైన ఉద్దేశం ఉంటుంది:

(1) సొంతగానితనాన్ని నిరూపించడానికి (పరమగీతం 8:6),

(2) అసలైనదని నమ్మించుటకు (ఎస్తేరు 3:12), మరియు

(3) లోనివాటిని భద్రంగా ఉంచుటకు (మత్తయి 27:66).

ప్రకటన 7లోని "సజీవుడగు దేవుని ముద్ర" ఈ మూడు పనులకు పనికి వస్తుంది. ఈ బానిసలు దేవునికి చెందినవారని యిది చూపుతుంది. దేవుని సేవకులు తప్ప మరెవ్వరు ముద్రింపబడరు. ముద్ర అసలైన స్థితిని చూపుతుంది. ఏదియేలాగున్నా, ప్రకటన 7లో కాపుదల సూచిస్తుంది. రాబోవు విపత్తులనుండి తప్పింపబడేలా ఆ బానిసలు ముద్రింపబడతారు.[21] వారు *ఈ విధంగా* కాపాడబడతారనే విషయం ప్రకటన 9లో కన్పిస్తుంది. అక్కడ నరక సంబంధమైన మిడతలకు "నొసళ్లయందు దేవుని ముద్రలేని మనుష్యులకు" హాని చేయ అనుమతి యివ్వబడింది (4 వ.).

యెహెజ్కేలు 9:2-6లో దీనికి సమాంతరం కన్పిస్తుంది: భక్తిహీనులైనవారిని శిక్షించడానికి హతము చేయు ఆరుగురిని దేవుడు పంపుతాడు. ఈ ఆరుగురితో పాటు ఒకడు "లేఖకుని సిరా బుడ్డితో బయలుదేరతాడు" (2 వ.). "-యెరూషలేమను ఆ పట్టణములో ప్రవేశించి ... దానిలో జరిగిన హేయకృత్యములను గూర్చి మూల్గు లిడుచు ప్రలాపించు చున్నవారి లలాటముల గురుతు వేయుమని" అతడు ఆజ్ఞాపింపబడ్డాడు (4 వ.). నిర్దోషులను ప్రత్యేకమైన గురుతుతో గుర్తించబడాలి. అటు పిమ్మట, హతము చేయువారు యెరూషలేమంతటా వెళ్లారు. "అందరు నశించునట్లు ఎవరిని విడిచిపెట్టక, పెద్దవారిని, చిన్నవారిని, కన్యకలను పిల్లలను స్త్రీలను చంపవలెను గాని" (6ఎ వ.), "ఆ గురుతు ఎవరికుండునో వారిని ముట్టకూడదు" (6బి వ.). యెహెజ్కేలు దర్శనంలో, ముద్ర[22] నమ్మకమైనవారిని కాపాడినట్టుగా, యోహాను దర్శనంలో ముద్ర నమ్మకమైనవారిని కాపాడింది.

ప్రజలను ముద్రించడమనేది నీకు వింతగా తోయవచ్చు. సాధారణంగా, వస్తువులు ముద్రింపబడతాయి,[23] అయితే యిక్కడ జనులు ముద్రింపబడ్డారు. ఏదియేలాగున్నా, ఆత్మ సంబంధంగా ముద్రింపబడడమనేది ఆనాటి క్రైస్తవులకు ఎరుకైనదే, నేడు కూడ అది ఎరుకయ్యే ఉండాలి. ఒక వ్యక్తి బాప్తిస్మం పొందినప్పుడు, తాను పరిశుద్ధాత్మను వరంగా పొందుతాడు (అపొస్తలుల కార్యములు 2:38; 5:32; గలతీయులకు 4:6లను కూడ చూడు) – ఆత్మ సంబంధమైన ఆ వ్యవహారం "ముద్రింపబడుట" అని సూచింపబడుతుంది. "క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన **ఆత్మ**చేత *ముద్రింపబడితిరి*. ...ఈ **ఆత్మ** మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు" (ఎఫెసీయులకు 1:13బి, 14ఎ; ఎఫెసీయులకు 4:30; 2 కొరింథీయులకు 1:21, 22లను కూడ చూడు).

పరిశుద్ధాత్మ మనలో నివసిస్తున్నాడన్న వాస్తవం (1 కొరింథీయులకు 3:16; 2 తిమోతి 1:14), సొంతగానితనాన్ని, అసలైన స్థితిని (రోమా 8:9), ప్రత్యేకించి దేవుని కొనసాగించే దైవానుగ్రహ సంబంధమైన ఏర్పాటును (రోమా 8:11, 26) సూచిస్తుంది.[24] మొదటి శతాబ్దంనుండి నేటివరకు క్రైస్తవులు ముద్రింపబడుతూ – కాపాడబడుతున్నారు – దేవునిచే!

ఇది మన పాఠం యొక్క కేంద్రస్థానానికి మనలను తెస్తుంది: వారు ఏ *భావంతో* కాపాడబడ్డారు? వారి శరీరాల్లో గుండ బాణాలు, ఖడ్గాలు దూసుకొనిపోకుండునట్టు కాపాడబడ్డారా? తమ్మును హత్య చేయ వచ్చినవారి గొడ్డళ్లు తమ గొంతులు తెంచలేనంత కఠినమైన రాళ్లవలె మారిపోగా, అవి ఎగిరిపడ్డాయా? ఆకలిగొన్న అగ్ని మంటలు వారి శరీరాలను నాకుతున్నప్పుడు కాలిపోకయుండునట్లు అవి అగ్నిచేత కాలనివిగా చేయబడ్డాయా? ప్రశ్నను యింకా దగ్గరకు తెచ్చి చూద్దాం, ఏ వ్యాధి సోకకుండ, క్యాన్సర్ కూడ (సోకకుండ) ఆ ముద్ర క్రైస్తవులను కాపాడుతుందా? ముద్రించబడడమంటే ఏ విధమైన యాక్సిడెంట్ జరుగకుండా కాపాడుతుందనా? ఆర్థిక సంబంధమైన బాధలు లేకుండా ముద్ర దానంతట అదే కాపాడుతుందా? ముసలితనంలో ఏర్పడే సాధక బాధలు లేకుండ ఆ ముద్ర మనలను తప్పిస్తుందా? నమ్మకమైన క్రైస్తవ జీవితానికి కుటుంబాలు విడిపోయే హృదయ వ్యాకులతలు ఏన్నడూ కలుగవా?

ఈ ప్రశ్నలకు జవాబులు ప్రతి ఒక్కరికి తెలుసు. జీవితం తేగల సమస్యలన్నిటికి క్రైస్తవుడు లోనైయుంటాడు, పైగా దేవుని పిల్లలుగా అనుభవించవలసిన బాధలు కూడ ఉంటాయని అటు లేఖనాలు యిటు మానవ అనుభవాలు తెలుపుతున్నాయి.[25] అధ్యాయం వెంట అధ్యాయం చదివే మన పఠనంలో, క్రైస్తవుల శ్రమానుభవాలను మనం చూచాం (1:9; 2:10, 13; 3:10; 6:4, 6, 8–11). "దేవుని ప్రత్యేకమైన జనులను ఏ *విధంగా* ముద్ర కాపాడుతుంది?" అని మరల అడుగుదాం.

ముద్ర వేసిన *స్థలంలో* జవాబు ఉందని నా నమ్మకం: "... మా దేవుని దాసులను వారి నొసళ్లయందు ముద్రించువరకు ..." (3 వ.; 9:4; 14:1; 22:4లను కూడ చూడు). దేవుని అంగీకారం పొందినవానికి దైవికమైన గుర్తు వారి నొసళ్ల మీద వేయబడుతుందని దాని అర్థం కాదు.[26] క్రూర మృగాన్ని సేవించినవారికి తమ "కుడిచేతి మీదనైనను తమ నొసటియందైనను ముద్ర వేయించుకొనుటను" గూర్చి తరువాత మనం చదువబోతాం (13:16; 14:9; 20:4 చూడు).[27] విశ్వాసులకు ఒక పెద్ద తెల్లని గుర్తు,

అవిశ్వాసులకు అదేవిధంగా వారి నొసళ్లయందును ఒక వికారమైన పసుపు గుర్తు వేసియుంటే, సహాయపడేది గాని, అలాటిది జరుగదు.

అలాటప్పుడు, "తమ నొసళ్లమీద" ముద్రింపబడే వాస్తవంలోని ప్రాధాన్యత ఏమి? ఎక్కువ మంది వ్యాఖ్యానకర్తలు ఈ విషయాన్ని పట్టించుకోలేదు. వారు ఒకవేళ ప్రస్తావించిన, నొసటి యొక్క ప్రాముఖ్యతను, నొసలు ముఖానికి కొట్టవచ్చినట్టు కన్పించే భాగమని నొక్కి చెప్పుతారు. "నొసలు *తెలివికి స్థానమైయున్నదని*" సూచించిన Robert Mulholland ఈ సింబాలిజం యొక్క ప్రాధాన్యతను గమనించినట్టు నేను నమ్ముతాను.[28] నీవు నేను మన నొసళ్లను తట్టుకొన్నప్పుడు మనం ఏమి సూచిస్తాం? మన మనస్సులను. "వారి నొసళ్లయందు" దేవుడు తన ముద్రను వేసియున్నాడంటే, వారి *తలంపులకును*, హృదయానికిని ఆయన కాపుదల నిస్తున్నాడని నేను ఒప్పింపబడ్డాను.

*(ప్రియ చదువరీ, ఈ పాయింటును యింప్రెస్ చేయ సహాయపడు: ఈ క్రింది చర్చలో "TYF" అనేది నీవు చూచే ప్రతిసారి, ఆగి, నీ నొసటిని తట్టు. ఇప్పుడు గత పేరాను తిరిగి చదువు ఇటాలిక్స్‌లో వ్రాసియున్న ప్రతి మాటకు నీ నొసటిని తట్టుకొంటూ ఉండు. అటు తరువాత వచ్చే పేరాలో దాన్ని కొనసాగించు.)*

దేవుని ప్రజలకు తమ నొసళ్లయందు ముద్రించడం, మృగాన్ని వెంబడించేవారి చేతుల మీదను నొసటియందును గురుతు వేయడమనేవి ద్వితీయోపదేశకాండం 6ను గుర్తుచేస్తాయి. అక్కడ ఇశ్రాయేలీయులు యిలా చెప్పబడ్డారు: "... ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. ... సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొనవలెను. అవి నీ కన్నుల నడుమ బాసికమువలె ఉండవలెను" (6–8 వచనాలు). (TYF.) యూదులు ఈ ఆజ్ఞలను అక్షరార్థంగా తీసికొని, చిన్న పెట్టెలు చేతిప్రతులతో కూడిన బహు చిన్న పెట్టెలను – వారి నొసటను, చేతుల మీదను కట్టుకునేవారు.[29] "నీ హృదయములో" అనేది అతి ప్రాముఖ్యమైన ప్రయోగమని ఎక్కువమంది అర్థం చేసికొన్నారు – మరియు దేవుని వాక్యము నొసళ్లకు, చేతులకు "కట్టుకొనడమంటే," వాక్యం హృదయంలో ఉండి వారి ఆలోచనను కార్యములను వశపరచుకోవాలి (TYF). అలాగే, విశ్వాసులకు ముద్ర వేయడం, అవిశ్వాసులకు నొసళ్లయందు గురుతు వేయడం వారి ఆలోచనా విధానాన్ని (TYF) ప్రభావితం చేసినట్టు సూచిస్తుంది!

నేను చెప్పేది అపార్థం చేసికోవద్దు. తన ప్రజల పక్షంగా దేవుడు వ్యక్తిగతంగాను చురుకుగాను జోక్యం పుచ్చుకొనడానికి దేవుడు వాగ్దానం చేసినట్టు దేవుని వాక్యంతో పరిచయం గల ఎవనికైనా తెలుసు. అంతరంగంలో బలమివ్వడానికి కూడ ఆయన వాగ్దానం చేశాడు (ఎఫెసీయులకు 3:20). మనం సహించగలిగిన దానికంటే మన శోధనలు అధికం కావని ఆయన మాట యిచ్చాడు (1 కొరింథీయులకు 10:13). సమస్త మేలు కలుగుటకు సమకూర్చి జరిగించడానికి ఆయన తన ప్రజలకు మాట యిచ్చాడు (రోమా 8:28). ఏదీ కానప్పటికి, పైకెత్తబడడానికిని, సమస్యల్లో క్రుంగి పోడానికిని మధ్యగల వ్యత్యాసం మనోభావానికి సంబంధించింది (TYF). ఇది మరోవిధంగా చెప్పాలంటే: ఇప్పుడే పేర్కొనబడ్డ వాగ్దానాలను నమ్మిన క్రైస్తవుడు (TYF). జీవితపు తుఫానులలో సజీవంగా నిలువగలడు; విశ్వసింపనివాడు అదే తుఫానులచేత మింగివేయబడగలడు.

నా పాయింటును ఉదహరించడానికి గాను, సాధారణంగా బాధింపబడడంలోను ప్రత్యేకించి తన మరణం విషయంలోను అపొస్తలుడైన పౌలు యొక్క తత్వాన్ని (TYF) గూర్చి ఆలోచించు:

> కావున మేము అధైర్యపడము; మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్య పురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు. మేము దృశ్యమైనవాటిని చూడక అదృశ్యమైనవాటినే నిదానించి చూచుచున్నాము గనుక క్షణమాత్రముండు మా చులకని శ్రమ మాకొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయు చున్నది. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు.
> భూమిమీద మన గుడారమైన యీ నివాసము శిథిలమైపోయినను, చేతిపనికాక దేవునిచేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని యెరుగుదుము (2 కొరింథీయులకు 4:16–5:1).

చనిపోడానికి అపొస్తలుడైన పౌలు తీర్మానించబడినప్పుడు, అతడిలా అన్నాడు,

> నేనిప్పుడే పానార్పణముగా పోయబడుచున్నాను, నేను వెడలిపోవు కాలము సమీపమై యున్నది. మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. ఇకమీదట నా కొరకు నీతికిరీటముంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకుమాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును (2 తిమోతి 4:6–8).

Donald Barnhouse అనే సువార్తికుని భార్య తన ముప్పైల్లో పలువురు పసిబిడ్డలను విడిచి, క్యాన్సర్‌తో చనిపోయింది. సమాధి చేయబోయే మార్గంలో, Barnhouseను అతని పిల్లలు వెళ్లుతున్న కారు ప్రక్కనే ఒక పెద్ద లారీ దాటుకొంటూ, తన నీడను ఆ కారు మీద వేసికొంటూ పోయింది. "లారీ నీడ నీ మీదగా వెళ్లగోరతావా లారీయే నీ మీదగా వెళ్లగోరతావా?" అని అతడు తన కుమార్తెనడిగాడు. "నీడచేతనే! నీడ హాని చేయదు" అని ఆ బాలిక జవాబు యిచ్చింది. ఆమె తండ్రి తల ఆడించి, "మరణం మీ అమ్మ మీదగా వెళ్లలేదు, మరణపు నీడ మాత్రమే (వెళ్లింది)," సమాధి వద్ద కీర్తనలు 23:4ఎ మీద అతడు ప్రసంగించాడు: "మరణ ఛాయ లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను (ఎందుకంటె) నీవు నాకు తోడైయుందువు."[30]

Mr. Barnhouse సెంటిమెంటుతో పౌలు తన్నుతాను గుర్తింపజేసికొనేవాడే. ఆ అపొస్తలుడు ముద్రించబడ్డాడు (TYF); అతడు కాపాడబడ్డాడు (TYF). ఆలాటి స్వభావం లేక తత్వంగల ఏ వ్యక్తికైనా (TYF) హాని కలుగదు!

ప్రకటన గ్రంథమంతటికిని ప్రకటన 7లో ప్రస్తావించబడిన ముద్రించబడడానికి మధ్య సమాంతరాన్ని గుర్తించడంవలన నా ఆలోచనలను యింకో అడుగు ముందుకు వేయాలని కోరుతున్నాను. (1) యోహాను ప్రకటన వ్రాసే సమయానికి, కఠినమైన హింసాకాండ యింకను రానైయుంది (ఉదాహరణకు 3:10 చూడు). ఆ హింసలో గుండా క్రైస్తవులు క్షేమంగా బయటికి వచ్చుటకు సహాయపడడానికే ప్రకటన గ్రంథం వ్రాయబడింది (2:10 చూడు). (2) ప్రకటన 7లో తీక్షణమైన గాలులు భూమిమీద

కొట్టబోతున్నాయి. రానున్న భయంకర దినాల్లో క్రైస్తవులను సజీవులుగా వారు ముద్రింపబడ్డారు. ప్రకటన గ్రంథం యొక్క ఉద్దేశం మొత్తం మీద ముద్రించి/రానున్న సంకటంనుండి దేవుని ప్రజలను కాపాడడమే.

ప్రకటనలో కన్పించే సూత్రాలను[31] యుద్ధ సన్నద్ధులైన క్రైస్తవులు జీర్ణించుకొని తమ ఆలోచనలో భాగంగా చేసికొన్నట్టయితే (TYF), ఏ నాశనపు గాలియు వారిని కలతపరచలేదు. ఈ ప్రకటన వరస పాఠాలు దేవుడు నిన్ను "ముద్రించే" విధానంలో భాగమై ఉండవచ్చునని నేను నమ్ముతున్నాను. ఈ గ్రంథం బోధించేదాన్ని నేర్చుకొని నీ హృదయంలో దాన్ని భద్రపరచుకో (TYF)!

## కాపాడబడువారి జాబితా దేవుని యొద్దనున్నది: ఆయన తనవారినెరుగును (7:4-8)

ఈ స్టడీని ముగించడానికి యిది బహు మేలైన స్థలం – కాని యింకా మనం అయిదు వచనాలను కవర్ చేయాలి, యింకో పాఠం నేర్చుకోవాలి. చివరి అయిదు వచనాలను అనేకులు ఈ పుస్తకంలోనే దిగ్భ్రమ కలిగించేవిగా ఆలోచిస్తారు:

> మరియు ముద్రింపబడినవారి లెక్క చెప్పగా వింటిని.[32] ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో ముద్రింపబడినవారు లక్ష నలువది నాలుగు వేలమంది. యూదా గోత్రములో ముద్రింపబడినవారు పండ్రెండువేలమంది. రూబేను గోత్రములో పండ్రెండు వేలమంది, గాదు గోత్రములో పండ్రెండు వేలమంది, ఆషేరు గోత్రములో పండ్రెండు వేలమంది, నఫ్తాలి గోత్రములో పండ్రెండు వేలమంది, మనష్షే గోత్రములో పండ్రెండు వేలమంది, షిమ్యోను గోత్రములో పండ్రెండు వేలమంది, లేవీ గోత్రములో పండ్రెండు వేలమంది, జెబూలోను గోత్రములో పండ్రెండు వేలమంది, యోసేపు గోత్రములో పండ్రెండు వేలమంది, బెన్యామీను గోత్రములో పండ్రెండు వేలమంది ముద్రింపబడిరి (4–8 వచనాలు).

ఈ లేఖన భాగము అక్షరార్థమైన యూదులను సూచిస్తుందని కొందరు గట్టిగా చెప్తుతారు.[33] ఈ క్రింది విషయాలు నిజమైతే ఆ తీర్మానానికి రావచ్చునని నేను ఉద్దేశపడుతున్నాను –

(1) ఇశ్రాయేలు పండ్రెండు గోత్రాలను గూర్చి నీకు ఏమియు తెలియనట్టయితే.

(2) క్రీ.పూ. 722లో[34] పది గోత్రాలవారు మిగిలిన రెండు గోత్రాలవారు క్రీ.శ. 70 తరువాత[35] తమ గుర్తింపును కోల్పోయారనే విషయం నీకు తెలియకుంటే.

(3) వేరైన గోత్రములు ఉనికిలోనున్నప్పుడు సయితం, వారు సంఖ్యలో బహుగా విభిన్నంగా ఉన్నారన్న విషయం నీవు ఎరుగకుండినట్టయితే.[36]

(4) జాతీయత ప్రభువునకు ఏ మాత్రం ప్రాముఖ్యత కాదన్న విషయం నీకు తెలియకపోతే, పౌలు యిలా రాశాడు, "యూదుడని గ్రీసు దేశస్థుడని భేదము లేదు; ఒక్క ప్రభువే అందరికి ప్రభువైయుండి, తనకు ప్రార్థనచేయువారందరియెడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడైయున్నాడు" (రోమా 10:12); "ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని


లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు” (గలతీయులకు 3:28). Burton Coffman యిలా రాశాడు,

> దేవుడు యూదులతో ఏమి చేయబోతున్నాడని మాటలాడుకునేదంతా వ్యర్థమును, తప్పుత్రోవ పట్టించడమును [క్రొత్త నిబంధనలో] ప్రతిదానికి విరుద్ధమునై యున్నది. జాతీయులుగా ఇరానీయులకు, డచ్‌వారికి, ఆంగ్లేయులకు లేదా జపానువారికి దేవుడు ఎలాగు ప్రత్యేకమైన ఏర్పాటు కలిగియుండలేదో, అలాగే యూదులకు కూడ ప్రత్యేకమైన ఏర్పాటు ఏదీ లేదు.[37]

పేర్కొనబడిన పండ్రెండు గోత్రాలు భౌతికమైన యూదులను సూచింపకపోతే, అది మరి దేనిని సూచిస్తుంది? పరిచయపు పాఠంలో, ప్రకటన గ్రంథంలో పాత నిబంధన పద ప్రయోగాలు చేయబడితే జరిగే “కిటుకు” కొరకు చూడమని చెప్పాను. ప్రకటన ఏడులో, యివ్వబడిన గోత్రముల జాబితాలో ఏదైనా అసాధారణమైన స్పాట్ కన్పిస్తుందేమో చూడు:

> యూదా, రూబేను, గాదు, ఆషేరు, నఫ్తాలి, మనష్షే,[38] షిమ్యోను, లేవి, ఇశ్శాఖారు, జెబూలూను, యోసేపు, బెన్యామీను.

జేష్ఠ సంతానమైన రూబేనుకొరకు సాధారణంగా ఉంచబడిన స్థానంలో – జాబితాలో యూదా పేరు ఉంచడం వింతగానే ఉంది.[39] మరి ఎక్కువ అసాధారణమైన విషయం లేవి, యోసేపులను జాబితాలో ఉంచడం, ఎఫ్రాయీమును, దానును జాబితాలోనుండి తొలిగించడం. లేవి యాకోబు కుమారులలో ఒకడు, అయితే అతని సంతతివారు “యాజక గోత్రికులు.” వారు మామూలుగా పన్నెండు గోత్రాల జాబితాలో చేర్చబడరు (సంఖ్యాకాండము 18:20–24; యెహోషువ 13:14 చూడు). దానికి బదులు గోత్రాల సంఖ్య పన్నెండుకు చేర్చడానికి, యోసేపు యొక్క యిద్దరు కుమారులు, ఎఫ్రాయీము, మనష్షే చేర్చబడ్డారు. వారు రెండు గోత్రాలుగా ఎంచబడ్డారు.



ఏదియెలాగున్నా, ప్రకటన 7లో, లేవి చేర్చబడ్డాడు – యాకోబు యొక్క మరి యొక కుమారుడైన దాను తొలిగించబడ్డాడు. పైగా, ఎఫ్రాయీము స్థానంలో యోసేపు చేర్చబడ్డాడు.[40] ప్రాముఖ్యమైన ఈ "మార్పులు చేర్పులు" మనకు యివ్వబడిన దైవికమైన టెలెగ్రాం – వీరు అక్షరార్థమైన యూదులు కాదని మనకు తెలపడానికి.[41]

అయితే మరి ఈ లేఖన భాగం ఎవరిని సూచిస్తుంది? 1నుండి 3 వచనాలవరకు గల మన స్టడీలో, ఈ లేఖన భాగం ముద్రింపబడిన క్రైస్తవులను గూర్చి మాట్లాడినట్లు నొక్కి చెప్పాం. 3వ వచనంలో ఉన్న "దాసులు" అనేది 1:1లో ఉన్న పదానికి ఒకటే అర్థం. ఈ గ్రంథం యొక్క ఉద్దేశం హింసింపబడుతున్న క్రైస్తవులను ఆదరించడం – వారు యూదులనుండి కాని అన్యజనులలోనుండి కాని.[42]

ఇది మరియొక ప్రశ్నను రేపుతుంది: 4నుండి 8 వచనాలవరకు క్రైస్తవులను సూచించేదైతే, *యూదా* గోత్రికుల సింబాలిజం ఎందుకు ఉపయోగింపబడింది?

(1) ప్రకటన గ్రంథమంతటిలో *యూదుల భాషా* ప్రయోగమంతా క్రైస్తవ ఉద్దేశాలను, భావాలను సూచించే సింబాలిజంగా సరితూచబడింది.

(2) *సంఘము ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలనే* క్రొత్త నిబంధన ఉపదేశంతో ఈ సింబాలిజం సరిపోతుంది. "యూదులు కాకయే తాము యూదులమని చెప్పుకొను" (2:9; 3:9ని కూడ చూడు) అని ప్రకటన 2, 3 అధ్యాయాలు పలికాయి. ఆ భాగాలను మనం చదివినప్పుడు, భౌతికమైన యూదులు యేసును మెస్సీయగా నిరాకరించారన్న విషయాన్ని నొక్కి చెప్పాం.[43] దీనికి సంబంధించి, రోమా 2:28, 29 కోట్ చేయబడింది: "బాహ్యమునకు యూదుడైనవాడు యూదుడు కాడు; శరీరమందు బాహ్యమైన సున్నతి సున్నతికాదు. అయితే అంతరంగమందు యూదుడైనవాడే యూదుడు. మరియు సున్నతి హృదయ సంబంధమైనదై ఆత్మయందు జరుగునదే గాని అక్షరమువలన కలుగునది కాదు ..." (RSV).

యూదులు ఏ విధంగాను ప్రత్యేకమైన ప్రజలు కారు – "అబ్రాహాము సంతానమైనంత మాత్రముచేత అందరును పిల్లలు కారు" (రోమా 9:7, 6వ వచనం కూడ చూడు). ఇప్పుడు అబ్రాహాము "*విశ్వాసులైనవారికందరికి* తండ్రియై యున్నాడు" (రోమా 4:11; గలతీయులకు 3:7, 29 కూడ చూడు). నేడు, సంఘము "దేవుని ఇశ్రాయేలు" అని పిలువబడుతుంది (గలతీయులకు 6:16). "శరీరమును ఆస్పదము చేసికొనక దేవునియొక్క **ఆత్మ**వలన ఆరాధించుచు, క్రీస్తుయేసునందు అతిశయపడడమే" సున్నతి ఆచరించడం (ఫిలిప్పీయులకు 3:3).

(3) ఇశ్రాయేలీయుల కొరకైన అసలైన ఉద్దేశాలను సంఘం నెరవేర్చుతున్నదన్న వాస్తవం ఈ సింబాలిజంతో సరిపోయినదై ఉంది. పాత నిబంధనలో ఇశ్రాయేలీయులను సూచించడానికి వినియోగింపబడిన పదాలు యిప్పుడు సంఘానికి వర్తిస్తున్నాయి. "దేవుని స్వాస్థ్యము" (ఎఫెసీయులకు 1:14; తీతు 2:14 కూడ చూడు). దేవుని "పరిశుద్ధ జనము" (1 పేతురు 2:9).

ఈ పంద్రెండు గోత్రములవారు సంఘము అని గుర్తించినంత మాత్రానే ప్రతి కష్టం

పరిష్కారం కాదు. మనకు "144,000" అనే ఆశ్చర్యకరమైన సంఖ్య ఉంది (4 వ.). ఈ సంఖ్యను అక్షరార్థంగానే తీసికోవాలని కొందరు నిర్బంధించారు[44] కొందరి ప్రకారం, 144,000 "సూపర్ సెయింట్స్" పరలోకంలో ప్రవేశింప అంగీకరింపబడతారని, మిగిలిన మనలాంటివారు – "ఆర్డినరీ" సెయింట్స్ నూతనపరచబడిన భూమితో తృప్తి పొంది యుండాలి.[45]

ఆలాటి బోధచే త్రోవ తప్పింపబడకుండునట్లు, ఇప్పటికే ప్రకటనలోని సింబాలిక్ సంఖ్యలతో తగినంతగా పరిచయం కలిగియుండవలసింది.[46] "12" సంపూర్ణతకు గురుతైయున్నది. గనుక "144" (పన్నెండుకు పన్నెండు రెట్లు) "సంపూర్ణత యొక్క సంపూర్ణత." "1000" సంపూర్ణతకు మరియొక గురుతైయున్నందున, "144,000" (144 × 1,000) "సంపూర్ణత తీవ్రపరచబడింది." మరోవిధంగా చెప్పాలంటే, "ఉన్నదంతా అదే; ఇకను ఏమియూ లేదు!"

"144,000" సంఖ్య ఉపయోగించడంలో, అప్పుడు మనం ఏమి నేర్చుకుంటాం? పాఠం కేవలం యిదే: దేవుని ప్రజలందరు ముద్రించబడ్డారు. తన అంగీకారపు ముద్రను వేసి, దేవుడు తన పిల్లలను కాపాడుతున్నప్పుడు, ఏ ఒక్కనిని కూడ ఆయన అందుకోలేక పోడు; ఆయనవారినందరిని ముద్రించాడు! ఈ సత్యాన్ని మనం ఎక్కువ పర్సనల్‌గా (స్వంతగా) చేసికొందాం. నీవు రాజ కుమారుడవైతే, నీవు అలక్ష్యపెట్టబడవు గదా. నీవు ముద్రించబడ్డావు!

దేవుడు తనవారిలో ఎవనిని అందుకోలేకపోలేదు అనేది ఆయన తన ప్రజలను ఎరుగును అని గుప్తం చేయబడింది. ముద్రించడమనే సింబాలిజంనుండి మనం నేర్చుకోవలసిన ప్రధాన సత్యమిదియని 14వ అధ్యాయం తేటపరుస్తుంది. 14వ అధ్యాయంలో, 144,000 మంది గొఱ్ఱెపిల్లతో సీయోను పర్వతం మీద నిలిచియుంటారు. "ఆయన నామమును, ఆయన తండ్రి నామమును వారి నొసళ్లమీద ఉంటుంది" (14:1బి). నా వద్ద బైబిలు ఉంది, దాని మొదట్లో నా పేరు స్టాంపు ఉంది – అది నాది మరి యింకెవరిది కాదని అది స్థాపించుతుంది.

14వ అధ్యాయం చదివేటప్పుడు ఈ ఆలోచనను ఎక్కువ వివరంగా పరిశోధించుదాం. ప్రస్తుతానికి, ఈ పాయింటును సంగ్రహం చేయడానికి 2 తిమోతి 2:19ఎ ని ఉపయోగిస్తాను: "అయినను దేవుని యొక్క స్థిరమైన పునాది నిలకడగా ఉన్నది – ప్రభువు తనవారిని ఎరుగును." నీవు దేవుని బిడ్డవైతే, ఆయన నిన్నెరుగును (నహూము 1:7; యోహాను 10:14లను చూడు): నిన్ను ఆయన సంపూర్ణంగా ఎరుగును. ఆయన నీ బలములను, బలహీనతలను ఎరుగును. నీవు అడుగక ముందే నీకు అక్కరగా ఉన్నవేవో ఆయనకు తెలుసు (మత్తయి 6:8). ఆయన నిన్ను ఎంత సన్నిహితంగా ఎరుగునంటే, నీ తలలో ఎన్ని వెంట్రుకలున్నాయో కూడ ఎరుగును (మత్తయి 10:30)!

ప్రభువునకు నీవు ప్రత్యేకమైన వ్యక్తివని నేను మరలా చెప్పుతున్నా!

## ముగింపు

1నుండి 8 వచనాలవరకు (ప్రత్యేకించి 1నుండి 3) మరల చదువు. ఈ భాగము నీ మీద ఏలాటి యింప్రెషన్ను కలిగిస్తుంది? వారిని కాపాడాలని, దేవుడు తన సేవకుల విషయంలో అక్కరగలవాడైయున్నట్టు తెలియడం లేదా? మా ప్రాంతంలో, "సంతకం పెట్టి, ముద్ర వేసి, అప్పగించడం" అనే పదాలను వాడతాం.[47] ఈ పాఠంలో, *గురుతుగా ముద్రించబడి,* తమ్మును కాపాడడానికి దేవుడు క్రైస్తవులకు తోడైయున్నట్టు చూచాం. తత్ ఫలితంగా క్రైస్తవులు తప్పింపబడ్డారని మన తరువాత పాఠంలో చూద్దాం.

ముగిస్తుండగా, "నీవు ముద్రింపబడ్డావా?" అని నేను అడుగవలసియుంది. జనులు బాప్తిస్మం పొందినప్పుడు, (నీటిలో ముంచబడినప్పుడు) పాపక్షమాపణ నిమిత్తం – దేవుడు పరిశుద్ధాత్మను వరముగా ప్రసాదిస్తాడు (అపొస్తలుల కార్యములు 2:38) – ఈ వ్యవహారాన్నే దైవికమైన ముద్ర వేయుటగా సూచింపబడింది (ఎఫెసీ. 1:13, 14). క్రొత్త నిబంధన ఉపదేశించినట్టు నీవు బాప్తిస్మం పొందకపోతే, నీవు ముద్రింపబడలేదు; దేవుని కాపుదల వాగ్దానం నీకు లేదు.

నేను ఈ పాఠాన్ని తుఫాను ఉదాహరణతో ఆరంభించాను. అటు భౌతికంగాను, యిటు భౌతికం కానిదిగానున్న అనేక తుఫానులలో నీవు ఉండియుండవచ్చు. జీవితపు తుఫాను క్రూరంగా ఉంటుందని నేను నిన్ను ఒప్పించనవసరం లేదు. నీవు గ్రహించవలసిన విషయమేమంటే, విజయంతో ఎదుర్కొనడానికి ఒకే మార్గం దేవుని ముద్ర కలిగి యుండడమే. క్రొత్త నిబంధన నియమం ప్రకారం నీవు బాప్తిస్మం పొందనట్టయితే, అది యిప్పుడే చేయుమని నిన్ను కోరుతున్నాను. వేచియుండకు, వెనుకాడకు![48]

సూచనలు

[1]ఆరు, ఏడు బూరల మధ్య మనకు యిలాగే విరామముంటుంది. [2]J. W. Roberts, *The Revelation to John (The Apocalypse)*, The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 70. [3]ఏడు ముద్రలలో చిత్రింపబడినవాటికి తోడు, 7వ అధ్యాయంలోని వాయువులు, తుఫానులని– ప్రత్యేకించి ఏడు బూరలకు జత చేస్తారు అది సాధ్యమే. ఏడు ముద్రలు ఏడు బూరలు ప్రాథమికంగా సమాంతరాలైయుండి, ఒకే కాలాన్ని కవర్ చేస్తాయి (మనం చూడబోతాం). ఈ వాయువులను ముద్రలతోనో, బూరలతోనో సంబంధం పెట్టినా, అది ప్రాముఖ్యమయ్యింది కాదు. ఇంతకు పాయింటేమంటే, క్రైస్తవుల మార్గంలో ఎప్పుడైనా ఏ బాధలైనా వచ్చినప్పుడు, దేవుడు వారిని కాపాడతాడు. [4]W. B. West, Jr., *Revelation Through First-Century Glasses,* ed. Bob Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 69. [5]వీరు దుష్ట శక్తులను వశపరచుకొనే దుష్టులైన దూతలు కారు. దేవుని ఆజ్ఞను నెరవేర్చు దేవుని సేవకులైయున్నారు. [6]ప్రకటన, బుక్ 1లో కన్పించే "ఇక్కడ ఘటసర్పాలుంటాయి!" అనే పాఠంలో చూడు. [7]"భూమియొక్క నాలుగు దిగంతములనుండి" (యెషయా 11:12) చెదరిపోయిన ఇశ్రాయేలీయులను పోగుచేయడాన్ని గూర్చి యెషయా పలికినప్పుడు, "ప్రతి చోటునుండి" అనే భావాన్ని సూచించాడు (యెషయా 11:11 చూడు). "దేశపు నలు మూలలనుండి" అని యెహెజ్కేలు 7:2లో పలికినది దీనికి మరో ఉదాహరణ. పాలస్తీనా చదరంగా ఉందా, దీర్ఘచతురస్రంగా ఉందా అని ప్రవక్తతో ఎవరు వాదించలేదు. [8]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 590. [9]H. L. Ellison, Scripture Union Bible Study Book Series, *1 Peter- Revelation* (Grand Rapids, Mich.:

Wm. B. Eerdmans Publishing Co., 1969), 57. [10]చెట్లను చేర్చడం అసాధారణం. వృక్ష జాతియంతటికి ప్రాతినిధ్యమివ్వడానికి కావచ్చు. లేదా తుఫాను తరువాత మిగిలే దృశ్యంలో బలమైన గాలులకు చెట్లు పడిపోవడం ఉంటుంది కనుక ప్రస్తావించి ఉండవచ్చు. 8:7లోను, 9:4లోను చెట్లు యింకా ఎదిగేవిగా ప్రస్తావించబడ్డాయి.

[11]ఉదాహరణకు, యిర్మీయా 4:11, 12; 23:19; 49:36; మరియు 51:1; KJV చూడు. వేడి ప్రదేశంలో నీవు జీవించుతూ బలమైన గాలులు వీచని చోట నీవు నివసించినట్టయితే, ఈ అలంకారం నీకు అంత అర్థవంతంగా ఉండకపోవచ్చు. తమ యిండ్లను విడిచి, బలీయమైన గాలుల దెబ్బలతో కొట్టబడేవారికి ఈ సింబాలిజం ఎంత తగినదో అర్థమౌతుంది. [12]G. R. Beasley-Murray, *The Book of Revelation,* New Century Bible Commentary Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974) 142నుండి ఈ ప్రతిపాదన సేకరించబడింది. గుడారము మరియు దేవాలయం తూర్పు దిశకు తిరిగి యుంటుందని బైబిలు విద్యార్థులు గుర్తుంచుకోవాలి. [13]మృతతుల్యమైన విగ్రహాలకు వ్యతిరేకంగా యెహోవా "సజీవుడగు దేవుడు" అనే తారతమ్యం సూచింపబడింది. [14]Homer Hailey, *Revelation*: *An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 202. "యోగ్యమైన గొఱ్ఱెపిల్ల" అనే పాఠంలో పత్రాలను ముద్రించడం మీద ఉన్న కామెంట్స్ చూడు. [15]"దాసులు" అని తర్జుమా చేసిన గ్రీకు పదానికి అర్థం, ప్రకటన పుస్తకం 1లో 1:1 మీద కామెంట్స్ చూడు. [16]నమ్మకమైనవారు సిద్ధపడేవరకు జలప్రళయాన్ని నిలిపిన సంఘటన జ్ఞాపకం వస్తుంది (1 పేతురు 3:20). [17]మనం కూడ పక్షపాతం చూపకూడదని దేవుడు కోరాడు (యాకోబు 2:1–9 చూడు). [18]దేవుడు "మన పక్షంగా" ఉన్నాడు (రోమా 8:31): ఆయన మన తరుపున ఉన్నాడు; మనకు మేలు చేయడానికి ఆయన పూనుకున్నాడు! [19]దేవుని కనికరమును పొందడానికి సంబంధించి కీర్తనలు 5:12; 30:5; 44:3; 106:4; సామెతలు 3:4; 8:35; 18:22; గలతీయులకు 1:10లను చూడు. [20]"ప్రత్యేకమైన" అనే పదం KJV, NASBల్లో కొన్నిసార్లు మాత్రమే కన్పిస్తుంది (ద్వితీయోపదేశకాండము 7:6 లో ప్రత్యేకంగా KJV చూడు), "పరిశుద్ధపరచబడుట," "పరిశుద్ధుడు" అనే పదాల్లో దేవునికి యిష్టులు అనే భావన చేర్చబడింది – ఈ పదాలు తరచుగా దేవుని ప్రజలకు వర్తింపజేయబడ్డాయి (1 కొరింథీయులకు 6:11; 2 తిమోతి 2:21; హెబ్రీయులకు 2:11; 10:10; 1 పేతురు 1:16; 2:5, 9లను చూడు).

[21]ఈ ముద్ర క్రైస్తవులను భద్రపరచినా, వారు నమ్మకస్థులు కాకుండ పడిపోయే అవకాశముంటుంది. లేకుంటే, నమ్మకంగా ఉండిపొమ్మని ప్రకటనలో కన్పించే హెచ్చరిక అర్థ రహితమై యుంటుంది (ఉదాహరణకు, 2:10). [22]ప్రకటనలో "ముద్రకును" "గురుతుకును" మధ్య తారతమ్యం చూడు, "గురుతు" అనేది వ్యతిరేకార్థంతో ఉపయోగింపబడింది. యెహెజ్కేలులోని "గురుతు," ప్రకటనలోని "ముద్ర" ఒకే భావంతో వినియోగించబడ్డాయి. [23]లేఖనాల్లో, పత్రాలు ముద్రించబడ్డాయి (1 రాజులు 21:8), సింహముల బోను ముద్రించబడింది (దానియేలు 6:17), క్రీస్తువారి సమాధి ముద్రింపబడింది (మత్తయి 27:66). [24]క్రైస్తవుల కొరకు అంతరంగంలో నివసించే పరిశుద్ధాత్మ, అద్భుత శక్తులతో ప్రత్యక్షం కాడు. [25]క్రైస్తవులు బాధలనుండి తప్పింపబడరు, వాటి ద్వారా తప్పింపబడతారు. [26]"Logo" అనేది "తేలికగా గుర్తించడానికి చిత్రింపబడిన పేరు, గురుతు, లేక ట్రేడ్‌మార్క్." [27]ప్రకటనలో "సజీవుడగు దేవుని ముద్రకును," "మృగము యొక్క *గురుతుకును"* మధ్య తారతమ్యం చేయబడింది (16:2; 19:20). రోము జరిగించే క్రూర కృత్యాలనుండి గురుతు జనులను తప్పించవచ్చును, గాని ముద్ర మాత్రమే దేవుని ఉగ్రతనుండి తప్పించగలదు. [28]M. Robert Mulholland, Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen. ed. M. Robert Mulholland, Jr. (Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990), 181. [29]లేఖన భాగాలతో చిన్న పెట్టెలను "రక్ష రేకులు" అని అన్నారు. మత్తయి 23:5లో ఈ అలవాటును ప్రభువు తేలికగా కొట్టి పారవేశారు. [30]Billy Graham, *Approaching Hoofbeats: The Four Horsemen of the Apocalypse* (New York: Avon Books, 1985), 210నుండి ఈ ఉదాహరణ సేకరించబడింది.

[31]"దేవుని పక్షంగా ఉంటే, మనం జయిస్తాం" అనే ప్రాథమిక సూత్రంతో చేర్చి, ఈ సత్యాల్లో కొన్నింటిని నీవు రివ్యూ చేయవచ్చు. [32]యోహాను వ్యక్తిగతంగా 144,000 మందిని లెక్క పెట్టలేదు; అతడు కేవలం సంఖ్య చెప్పాడు. దీని ప్రాముఖ్యత తరువాత పాఠంలో చెప్పబడుతుంది. [33]వెయ్యేండ్ల పరిపాలనావాదుల్లో ఎక్కువ మంది (యితరులు కొందరు) వీరిని అక్షరార్థమైన యూదులుగా ఎంచుతారు. 144,000 మంది యూదులని, లెక్కింప శక్యం కాని జన సమూహము 9నుండి 17 వచనాలలో అన్యజనులని సాధారణంగా వీరు నమ్ముతారు. ప్రతి గుంపులోను యూదులు అన్యజనులు కలిసియున్నట్టు మనం చూడబోతాం. [34]క్రీ.పూ. 722లో, ఉత్తరపు ఇశ్రాయేలు గోత్రాలను అష్షూరీయులు జయించి, ఇశ్రాయేలీయులలో అనేకులను చెరగొనిపోయిరి. "పోయిన పది గోత్రాలు" అని కొందరు అనే మాటలకు విలువ ఉండదు. పది గోత్రాలలో శేషమున్న సంగతి, బబులోను

చెరనుండి యూదులు తిరిగి వచ్చిన తరువాత 12 గోత్రాలవారి కొరకు బలి అర్పించబడిన దానినుండి విదితమైయుంటుంది (ఉదాహరణకు, ఎజ్రా 6:17 చూడు). ఇశ్రాయేలీయులు విగ్రహారాధనలో పడినప్పుడు, ఈ శేషము యూదాకు వెళ్లియుండవచ్చు. [35]క్రీ.శ. 70లో, రోమీయులచే యెరూషలేము నాశనం చేయబడింది; వంశావళికి సంబంధించిన రికార్డులు పోయాయి. నేడు, తాను ఏ గోత్రంనుండి వచ్చాడో ఏ యూదునికి తెలియదు. [36]ప్రతి గోత్రంనుండి సరిగ్గా ఒకే సంఖ్య (12,000) మార్పు చెందుతారనేది ఎంతటి జరుగకూడని పనియై ఉంటుంది? [37]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 154. [38]పాత నిబంధన జాబితాకు భిన్నంగా కావాలనే వేరైన జాబితా యివ్వబడిందన్న సంగతిని గ్రహించని కొందరు, ఈ జాబితాను "చక్కదిద్దటానికి" ప్రసవవేదన పడతారు. దాను అనేది జాబితాలో లేనందున, ఆ సమయంలో "Man" అని ఉంది. అసలైన చేతిప్రతిలో "Dan" అనే ఉందని అంటారు. "Dan" అనేదాన్ని కొందరు చూచి వ్రాసేవారు "Man" అని వ్రాశారని, తరువాత దాన్ని "Manasseh"గా "పొడిగించారని" వారంటారు. ఆలాటివి జరిగినట్టు ఎక్కడా రుజువులు లేవు. [39]ఆదికాండం 35:22–26; సంఖ్యాకాండము 13:4–15; ద్వితీయోపదేశకాండము 33:6–29లను చూడు. క్రీస్తు యూదా గోత్రంనుండి వచ్చినందున యూదా పేరు మొదట వ్రాయబడిందని కొందరన్నారు (ప్రకటన 5:5). [40]దానును, ఎఫ్రాయిూమును ఎందుకు వదలిపెట్టబడ్డారో కొందరు ఊహిస్తారు. తక్కిన గోత్రాలకంటె ఈ రెండు గోత్రాలు విగ్రహారాధనకు బహు సమీపంగా కలిసిపోయాయట. ఆదికాండం 49:17ను ఆధారం చేసికొని ప్రాచీన రబ్బీల మూఢ నమ్మకాన్ని కొందరు సూచించారు. ఈ రెండు గోత్రాలు విడిచిపెట్టబడడంలో ఏ ప్రాముఖ్యతయైనా ఉందో లేదో మనకు తెలియదు.

[41]ఈ పాయింటు మీద Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 146-51 ఎక్కువగా చర్చించింది. [42]144,000 క్రైస్తవులను సూచిస్తుంది – ఏ క్రైస్తవులనైనా, కేవలం హతసాక్షులైన క్రైస్తవులనే కాదు. ఇది ప్రస్తావించబడాలి ఎందుకంటె హతసాక్షులవ్వడంలో ప్రత్యేకమైన సద్గుణమున్నట్టు కొందరు క్రైస్తవులు భావిస్తున్నారు. ఈ విషయంలో Coffman కామెంటు గమనార్హమైనది: "వీరోచితమైన ఒక్క తీర్మానపు కార్యంవలన హతసాక్షి యొక్క కిరీటాన్ని పొందవచ్చు (ఇది నిజంగా మహిమాయుక్తమైనదే); కాని ఒక నిజమైన క్రైస్తవునికి ప్రాణం పోయేవరకు నిలిచి కిరీటం పొందడం అంతే గంభీరమైనది అంతే కష్టమైనది" (Coffman, 158). [43]"ధనముగల పేద సంఘం" అనే పాఠం ప్రకటన పుస్తకం 1లో 2:9పై ఎక్కువ సమాచారం కొరకు చూడు. [44]ఆది సెవెంత్ డే ఎడ్వెంటిస్టులు బోధించిందేమంటే – కేవలం 144,000 మాత్రమే కడపటిగా పరలోకమందు రక్షింపబడతారని. వారి సభ్యత్వం ఆ సంఖ్యకు చేరుకొంటున్నప్పుడు, వారు ఆ ఉపదేశాన్ని మానివేశారు. ఇతర చిన్న గ్రూపులు దాన్నే బోధిస్తారు. దీనికి ప్రతిపాదకులు యెహోవా సాక్షులు – 144,000 మాత్రమే పరలోకంలో ఉంటారని వారంటారు. (Ed Sanders, "Revelation and the Cults," *Harding University Lectures* [1992]: 250 చూడు.) Black Muslims ఈ లేఖనాన్ని ఉపయోగించుకొని 144,000 black men పరలోకంలో ఉంటారని బోధిస్తున్నట్టు నేను విన్నాను. [45]నమ్మకమైన ప్రతి దేవుని బిడ్డకు "అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము" ఉన్నట్టు బైబిలు చెప్తుతుంది (1 పేతురు 1:4). [46]"12," "1,000," "144," మరియు "144,000" అనే సంఖ్యల సింబాలిజం యొక్క ఉపయోగం మీద నీ మనస్సును రిఫ్రెష్ చేసికోవద్దు. ప్రత్యేకించి వాటిపై కామెంట్లు చూడు. [47]"Signed, sealed, and delivered" డాక్యుమెంట్ బద్ధునిగ చేయు డాక్యుమెంట్. "Signed, sealed, and delivered" అనేదాన్ని స్థిరపరచబడినదిగా మనం భావిస్తాం. [48]నీవు దీన్ని ప్రసంగంగా ఉపయోగించితే అపనమ్మకస్థులైన క్రైస్తవులను పునరుద్ధరింప ప్రయత్నించు (అపొస్తలుల కార్యములు 8:22; యాకోబు 5:16). [49]"మనం భయపడవలసిన ఒకే విషయం భయానికే" Roosevelt అనే మాజీ అమెరికా ప్రసిడెంట్ (Quoted in John Bartlett, *Bartlett's, Familiar Quotations*, ed. Justin Kaplan [Boston: Little, Brown, and Company, 1992], 648.)

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. 6వ అధ్యాయపు మాటలు చదివినవారి మనస్సులోనుండి పుట్టే ఏ ప్రశ్నలకు 7వ అధ్యాయం జవాబులిస్తుంది?
2. "నాలుగు" అనే సింబాలిక్ అంకె యొక్క భావాన్ని వివరించు.
3. బిగబట్టబడిన నాలుగు వాయువులు ఏమి?
4. ముద్రింపబడనైయుండిన బానిసలు ఎవరు?
5. ఏ భావంతో దేవుడు పక్షపాతి కాడు? ఏ భావంతో దేవుడు పక్షపాతి?
6. ముద్రలోని మూడు ఉద్దేశాలను తెలుపుము.
7. బాప్తిస్మానికీ క్రైస్తవుల ఆత్మ సంబంధమైన ముద్రకూ మధ్యగల సంబంధాన్ని వివరించు.
8. ఈ పాఠం ప్రకారం క్రైస్తవులు తమ నొసళ్ల మీద ముద్ర వేయబడడంలో గల ప్రాముఖ్యత ఏమి?
9. పండ్రెండు గోత్రములచే ఎవరు సింబలైజ్ చేయబడ్డారు?
10. 144,000 అనే సంఖ్య యొక్క ప్రాముఖ్యతను వివరించు.
11. ప్రకటన 7:1-8నుండి నేర్చుకోవలసిన ప్రాముఖ్యమైన పాఠం నీ దృష్టిలో ఏది?



నలుగురు దూతలు నాలుగు వాయువులను పట్టుకొను (7:1)



దూత దేవుని దాసులను ముద్రించుట (7:3)